క్లుప్తంగా

చికిత్స పొందుతున్న విద్యార్థికి పరామర్శ



శ్రీనాథ్‌ను పరామర్శిస్తున్న అందెల

కందుకూరు: మండల పరిధిలోని లేమూరు చౌరస్తా వద్ద ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నిమ్స్‌లో చికిత్స పొందుతున్న లేమూరుకు చెందిన విద్యార్థి శ్రీనాథ్‌ను శుక్రవారం బీజేపీ నేత శ్రీరాములుయాదవ్ పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను కోరారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

సమస్యలు పరిష్కరించండి



భిక్షాటన చేస్తున్న వీఓఏలు

కందుకూరు: సమస్యల పరిష్కారం కోరుతూ వీఓఏలు శుక్రవారం కందుకూరులోని ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార సంస్థల వద్ద భిక్షాటన చేసి తమ నిరసన తెలిపారు. వీరికి పంచాయతీ కార్యదర్శులు మద్దతు తెలిపారు. సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కాగా సమస్యలపై ఆర్డీఓ సూరజ్‌కుమార్‌కు వీఓలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఓఏలు రాంచంద్రారెడ్డి, సురేష్, యాదగిరి, జ్యోతి, మౌనిక, సంధ్య, మమత, పద్మ, రాధ, గీత, శారద, రజని, మంజుల తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం



రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న చల్లా నర్సింహారెడ్డి, నాయకులు

మీర్‌పేట: పరీక్ష పత్రాల లీక్, నిరుద్యోగుల పట్ల ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న చలో నల్లగొండ, నిరుద్యోగ నిరసన కార్యక్రమానికి బయలుదేరుతున్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, ముఖ్య నాయకులు శుక్రవారం మందమల్లమ్మ చౌరస్తా వద్ద ఘన స్వాగతం పలికారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రంలో అధికారంలో వస్తామన్నారు. నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, బడంగ్‌పేట మేయర్ పారిజాత, చల్లా బాల్‌రెడ్డి, శ్రీశైలం, వెంకటేశ్‌గౌడ్, మధుసూదన్, అఫ్జల్‌బేగ్, యాదిరెడ్డి, తదితరులు ఉన్నారు.

కాలనీల్లో పబ్లిక్ కాంటాక్ట్ ప్రోగ్రాం

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ డివిజన్ కృష్ణానగర్ కాలనీలో శుక్రవారం జీహెచ్‌ఎంసీ అధికారులు 'పబ్లిక్ కాంటాక్ట్ ప్రోగ్రాం విత్ కాలనీ అసోసియేషన్' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. కాలనీలో మంజూరైన సీసీరోడ్డును వెంటనే వేయాలని, సాయి ఫంక్షన్‌హాల్ దగ్గర డ్రైనేజీ లైన్‌తో ఇబ్బందులు పడుతున్నందున లైన్ మార్చాలని కోరడంతో పాటు బీటీరోడ్లకు ప్యాచ్ వర్క్స్ చేయాలని, రోజువారీగా శానిటేషన్ పనులు చేపట్టాలని, విద్యుత్ పోల్స్, లైట్లు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు డీజీఎం సరితను కోరారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు పూజ, శివ, సురేష్, సతీష్, శంకర్, శ్రీను, బీఆర్‌ఎస్ నాయకులు లోకసాని కొండల్‌రెడ్డి, ప్రత్యూష్, బోయ శివకుమార్, ఫయాజ్, గుఫ్రాన్, కాలనీవాసులు రాజశేఖర్, కృష్ణాచారి,సుదర్శన్‌చారి, అనంతయ్య, శ్యామ్, వందన్, యాదగిరి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కేసీతండాలో కంటివెలుగు శిబిరం



సిబ్బందితో వైద్యాధికారి మౌనిక

యాచారం: కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యాచారం ప్రభుత్వాస్పత్రి వైద్యాధికారి డాక్టర్ మౌనిక పేర్కొన్నారు. మండల పరిధిలోని కేసీతండాలో శుక్రవారం కంటివెలుగు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. కేసీతండాలోని గిరిజనులు కంటివెలుగు కేంద్రాలకు వచ్చి ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవడంతో పాటు అవసరమైనవారు కంటి అద్దాలను పొందాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారు, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్‌నాయక్, వైద్య సిబ్బంది సుగుణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు పైకి.. మ్యాన్‌హోళ్లు కిందికి

- నందిహిల్స్ రహదారిపై ప్రమాదకరంగా మ్యాన్‌హోళ్లు
- రహదారిని అభివృద్ధి చేసి మ్యాన్‌హోళ్ల ఎత్తును పెంచని కాంట్రాక్టర్
- ప్రమాదాలబారిన పడుతున్న వాహనదారులు



నందిహిల్స్ రోడ్డుపై మ్యాన్‌హోల్‌లో దిగబడిన కారు (ఇన్‌సెట్‌లో) రహదారిపై ప్రమాదకరంగా మ్యాన్‌హోళ్లు

మీర్‌పేట: రహదారిని అభివృద్ధి చేశారు.. డ్రైనేజీ మ్యాన్‌హోళ్లను వదిలేశారు.. దీంతో ఆ ప్రాంతంలో తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలోని నందిహిల్స్ చౌరస్తా నుంచి విజ్ఞానపురి కాలనీ వరకు బీఎస్‌రెడ్డి నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిని ఇటీవల బీటీరోడ్డుగా అభివృద్ధి చేశారు. రోడ్డును అభివృద్ధి చేసినంతవరకు బాగే ఉన్నప్పటికీ.. రహదారిపై ఉన్న డ్రైనేజీ మ్యాన్‌హోళ్లను అలాగే వదిలేయడంతో ప్రమాదకరంగా మారాయి. మ్యాన్‌హోళ్లు కిందకు.. రోడ్డు పైకి ఉండటంతో అవి కనిపించక వాహనాలు గుంతలో దిగబడి నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రోడ్డు వేసే సమయంలో కాంట్రాక్టర్ మ్యాన్‌హోళ్లను అలాగే వదిలేయడం.. అధికారులు పట్టించుకోకపోవడం వల్లే మ్యాన్‌హోళ్లు ప్రమాదకరంగా మారాయని స్థానికులు తెలిపారు.

తరచూ ప్రమాదాలు...

ప్రధాన రహదారి కావడంతో నిత్యం వందలాది వాహనాల రాపోకలు ఉంటాయి. దగ్గరికి వచ్చే వరకు కూడా మ్యాన్‌హోళ్ల గుంతలు కనిపించకపోవడంతో వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. ఇక రాత్రివేళల్లో అయితే కార్లు, ద్విచక్ర వాహనాలు మ్యాన్‌హోల్ గుంతల్లో ఇరుక్కుని పలువురు గాయాలబారిన పడుతున్నారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి మ్యాన్‌హోళ్ల ఎత్తును పెంచడంతో పాటు మ్యాన్‌హోళ్లకు మూతలు బిగించి ప్రమాదాలను అరికట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

రోడ్డుకు సమాంతరంగా చేస్తాం

రోడ్డు అభివృద్ధిలో భాగంగా డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు కొంత లోపలికి వెళ్లడం జరిగింది. మ్యాన్‌హోళ్లను ఆరు ఇంచులు పైకి లేపి రోడ్డుకు సమాంతరంగా చేస్తాం. వారం రోజుల్లో పనులను ప్రారంభించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చేస్తాం.

– గోపీనాథ్, డీఈ, మీర్‌పేట కార్పొరేషన్

నాసా సదస్సుకు 'మోడల్' విద్యార్థులు

అభినందించిన మంత్రి కేటీఆర్



మంత్రి కేటీఆర్‌తో మోడల్ స్కూల్ విద్యార్థులు

మహేశ్వరం: మే నెలలో అమెరికా దేశంలోని టెక్సాస్‌లో జరగనున్న నాసా కాన్ఫరెన్స్ సదస్సుకు ఎంపికైన మహేశ్వరం మోడల్ స్కూల్ విద్యార్థులను ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ శుక్రవారం నగరంలోని పార్క్ హయత్ హోటల్‌లో కలిసి అభినందించారు. నాసా సదస్సుకు మహేశ్వరం మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక కావడంపై మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు అన్నివిధాలా సహకారం అందిస్తానని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనుంజయ తెలిపారు. విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి, యువ నాయకులు కార్తీక్‌రెడ్డి సహకారంతో మంత్రి కేటీఆర్‌ను కలవడం జరిగిందని వారు తెలిపారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు బాబు, కేసీ తండా సర్పంచ్ మోతీలాల్ నాయక్ ఉన్నారు.

25 గుడిసెలు దగ్ధం

రొట్టెలు చేసుకుని మంటలార్పని కార్మికులు



అగ్నికి ఆహుతైన గుడిసెలు

పహాడీషరీఫ్: పూరిగుడిసెలు అగ్నికి ఆహుతైన సంఘటన బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బీరప్ప ఆలయం వెనుకాల.. వలస వచ్చిన చత్తీస్‌ఘడ్‌కు చెందిన కార్మికులు గూడారాలు ఏర్పాటు చేసుకున్నారు. శుక్రవారం ఉదయం రొట్టెలు చేసుకున్న కార్మికులు మంటలార్పకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. క్రమేణా మంటలు వ్యాపించి అన్ని గుడిసెలకు వ్యాపించింది. దాదాపు 25 గుడిసెల్లోని సామగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యింది. ఫైరింజన్ వచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. బాలాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి తరలిరండి



కందుకూరులో సమావేశమైన కుమ్మరి సంఘం నాయకులు

కందుకూరు: కందుకూరులో శనివారం నిర్వహించనున్న మహేశ్వరం నియోజకవర్గం కుమ్మర్ల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు ఎగిరిశెట్టి బాలయ్య కోరారు. శుక్రవారం కుమ్మరి సంఘం ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ సమ్మేళనానికి మంత్రి సబితారెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి రవి, తుక్కగూడ కౌన్సిలర్ జాపాల భావన, సిరిగిరిపురం సర్పంచ్ సురేశ్, నాయకులు జయమ్మరాజు, సాంబయ్య, లింగమయ్య, జాపాల ఈశ్వర్, మహేష్, రాఘవేందర్, సురేష్, మధుకర్, శంకర్, మండల యూత్ ప్రెసిడెంట్ ఎగిరిశెట్టి నరేష్ పాల్గొన్నారు.

హామీ ఇచ్చే వరకు సమ్మె విరమించం



కందుకూరు: ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న పంచాయతీ జూనియర్ కార్యదర్శులు

కందుకూరు: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ జూనియర్ కార్యదర్శులు, పంచాయతీ ఔట్ సోర్సింగ్ కార్యదర్శులు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. క్రమబద్ధీకరణ విషయమై రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు సమ్మె విరమించేదిలేదని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. కాగా, ఎంపీడీఓ ఎస్.వెంకట్రాములు, ఎంపీఓ విజయలక్ష్మీ, ఏపీఓ రవీందర్ రెడ్డి, సీనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఉద్యోగులు వీరికి సంఘీభావం తెలిపారు.

జీఓ విడుదల చేయాలి..

మహేశ్వరం: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగు సంవత్సరాల శిక్షణకాలం పూర్తయినందున ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజేషన్ జీఓను విడుదల చేయాలని తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు శివ డిమాండ్ చేశారు. విధులను బహిష్కరించి శుక్రవారం మండల కేంద్రంలో పంచాయతీ జూనియర్ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019లో నిర్వహించిన నియామక పరీక్షలో పేర్కొన్న విధంగా 3 సంవత్సరాల ప్రొబేషన్‌తో అదనంగా పెంచిన మరో సంవత్సరం ప్రొబేషన్ కాలం ఈనెల 11తో ముగిసిందన్నారు. జేపీఎస్‌లను క్రమబద్ధీకరిస్తూ నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా లెక్కించాలని, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను కూడా పర్మినెంట్ చేయాలన్నారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె విరమించమన్నారు. డివిజన్ అధ్యక్షులు జావిద్, మండల అధ్యక్షులు రాము, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పరమేశ్, నదీమ్, సందీప్, విజయ్, శ్రీను, రాజు, సుదర్శన్, మనోజ్, దివాకర్, ధృవ, పుష్ప, అనూష, మనీషా, సక్కుబాయి, లక్ష్మీ, నిర్మల పాల్గొన్నారు.



మహేశ్వరం: నిరసన దీక్షలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

ప్రజల ఫిర్యాదులపై వెంటనే స్పందించండి

మున్సిపల్ ఛైర్మన్ మధుమోహన్



మాట్లాడుతున్న ఛైర్మన్ మధుమోహన్

తుక్కుగూడ: ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని మున్సిపల్ ఛైర్మన్ కే.మధుమోహన్ అన్నారు. తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో తన అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీ వ్యాప్తంగా నెలకొన్న ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులను సమీక్షించినట్లు తెలిపారు. ప్రజల ఫిర్యాదులపై అధికారులు స్పందించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బీ.వెంకట్రామ్, వైస్ ఛైర్మన్ బి.వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు వై.శివకుమార్. ఆర్. సుమన్, విలాస్, హేమలత, భావన, పద్మ, ఏఈఈ కె.భార్గవ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డీఎస్‌పీ నాయకులు

ఆమనగల్లు: ఈనెల 30న హైదరాబాద్‌లో డీఎస్‌పీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. ఆమనగల్లు పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను వారు ఆవిష్కరించారు. డీఎస్‌పీ వ్యవస్థాపకులు విశారధన్ మహరాజ్ చేపట్టిన 10వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ముగింపు సందర్భంగా బహిరంగ సభ ఉంటుందన్నారు. వాల్‌పోస్టర్ ఆవిష్కరణలో డీఎస్‌పీ రాష్ట్ర నాయకులు శంకర్, జిల్లా కార్యదర్శి రమేశ్, నాయకులు శివప్రసాద్, సైదులు, రాజు, శ్రీను, రవి, మహేశ్, శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కులసంఘాల బలోపేతానికి కృషి

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



ప్రొసీడింగ్ అందజేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

యాచారం: మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో వడ్డెర సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి రూ.10 లక్షల నిధులను మంజూరు చేశారు. ఇబ్రహీంపట్నం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే నల్లవెల్లి గ్రామానికి చెందిన వడ్డెర సంఘం నాయకులకు నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్‌ను అందజేశారు. కుల సంఘాల ఆర్థిక ప్రగతి, కుల సంఘాల్లో చైతన్యం కోసం బీఆర్‌ఎస్ సర్కార్ ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమేష్‌గౌడ్, నాయకులు గండికోట యాదయ్య, ఓరుగంటి యాదయ్యగౌడ్, పాలకూర్ల లక్ష్మీపతిగౌడ్, కాసాని రవిగౌడ్, జంగయ్య, వెంకటేష్, పాండు, శ్రీను, సుధాకర్, నర్సింహ, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జలాలుద్దీన్ గంధోత్సవం



గంధోత్సవంలో మైనార్టీ నాయకులు, యువకులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో గురువారం రాత్రి హజ్రత్ సయ్యద్ జలాలుద్దీన్ షావలి గంధోత్సవాన్ని మైనార్టీ నాయకులు, యువకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక జామా మసీదు వద్ద గంధోత్సవాన్ని జామా మసీదు కమిటీ అధ్యక్షుడు మహ్మద్ మాసూం ప్రారంభించారు. పట్టణంలోని జాతీయ రహదారి, వివిధ కాలనీల్లో గంధోత్సవం నిర్వహించారు. ర్యాలీలో పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇమామ్ మౌలానా అబ్దుల్ వాహేద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గంధోత్సవంలో వివిధ మసీదు కమిటీల అధ్యక్షులు మాసూం, గౌస్ మైనోద్దీన్, ఖాదర్‌ఖాద్రీ, స్థానిక నాయకులు అలీబేగ్, మహ్మద్ బేగ్, సయ్యద్ ఖలీల్, రజాక్, జబ్బార్, నయీం, మజీద్, ఖాదర్, జహంగీర్, సాజిద్, అలీం, అజీం, హఫీజ్, అన్వర్, జహీర్, ఇమ్రాన్, ఫిరోజ్, హైమద్, అఫ్సర్, జానీపాషా, ఫిర్దోస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

కడ్తాల్: కడ్తాల్ మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యలయంలో శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీలతో పాటు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరుకావాలని కోరారు.

దర్గా ప్రహరీ నిర్మాణానికి మెటీరియల్ అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్‌లో సుభానీ దర్గా ప్రహరీ నిర్మాణానికి ఉప్పల ట్రస్టు ఛైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ చేయూతనిచ్చారు. స్థానిక మైనార్టీ నాయకుల కోరిక మేరకు దర్గా ప్రహరీ నిర్మాణానికి శుక్రవారం ట్రస్టు సభ్యులచే ఇసుక, సిమెంట్, ఇటుక తదితర నిర్మాణ మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజీజ్, సయిద్, షకీల్, జాని, నయీం పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

తలకొండపల్లి: మండల పరిధిలోని దేవుని పడకల్ శ్రీ వేంకటేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తులు హుండీలో వేసిన కానుకలు, నగదును శుక్రవారం లెక్కించారు. ఆలయ ఈఓ మోహన్‌రావు, ఉప సర్పంచ్ రాజమోని తిరుపతి, ఆలయ నిర్వాహకులు ఆంజనేయుల సమక్షంలో హుండీని లెక్కించారు. హుండీ ఆదాయం రూ.82,362 వచ్చిందని వారు తెలిపారు. కార్యక్రమంలో లట్టుపల్లి మధు, కుమార్‌రెడ్డి, ఆంజనేయులు, వెంకటేశ్, కృష్ణ, మహేష్, హరికృష్ణ పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఆమనగల్లు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3 రోజుల పాటు నిర్వహించే మండల స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేశ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణానాయక్, ప్రధాన కార్యదర్శి మల్లేశ్, కోశాధికారి రవి, సభ్యులు పాల్గొన్నారు.



టాస్ వేస్తున్న మహేశ్

బీఆర్‌ఎస్‌తోనే రైతు సంక్షేమం

రైతుబంధు జిల్లా ఛైర్మన్ లక్ష్మారెడ్డి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మారెడ్డి

మంచాల: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వరిధాన్యం విక్రయించాలని రైతుబంధు జిల్లా ఛైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి అన్నారు. మంచాల, బోడకొండ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. రైతు సంక్షేమంలో భాగంగానే వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు చేస్తారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా బోడకొండ గ్రామంలో మండల పరిషత్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నర్మద, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చంద్రయ్య, పీఏసీఎస్ ఛైర్మన్ పుల్లారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పావని, సర్పంచ్‌లు జగన్‌రెడ్డి, అలివేలు, ఎంపీటీసీ సభ్యుడు నరేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు వాజీద్, ఉప సర్పంచ్ భద్రీనాథ్ గుప్తా, నాయకులు శ్రీశైలం, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

గురుకుల ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



ఇబ్రహీంపట్నం: గురుకుల ఉపాధ్యాయ, డీఎస్సీ ఉద్యోగాలకు సిద్ధమౌతున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంకేఆర్ ఫౌండేషన్ అధినేత, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రకటించారు. ఇబ్రహీంపట్నంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 9,811 గురుకుల ఉపాధ్యాయ, డిగ్రీ, జూనియర్ లెక్చరర్ల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ వెలువరించిందని తెలిపారు. ఆయా ఉద్యోగాలకు సంబంధించి ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వారా శిక్షణను అందించాలని నిర్ణయించినట్లు చెప్పారు. పేద, మధ్య తరగతి వర్గాల యువతకు మేలు చేకూరాలనే సదుద్దేశ్యంతో ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణను అందిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 30 నుంచి ఇబ్రహీంపట్నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. త్వరలో వెలువడనున్న డీఎస్సీ కోసం సిద్ధమయ్యే అభ్యర్థులకు కూడా ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫౌండేషన్ ఛైర్మన్ మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో ఈ శిక్షణా శిబిరానికి తగు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఫౌండేషన్ కార్యదర్శి జెర్కొని రాజు మొబైల్ నంబర్ 99485 55125కు కాల్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు.

వీఓఏల భిక్షాటన

కడ్తాల్: ఐకేపీ వీఓఏల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో వీఓఏలు చేపట్టిన సమ్మె శుక్రవారానికి 11వ రోజుకు చేరుకుంది. సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. అనంతరం వీఓఏలు తమ డిమాండ్లకు సంబంధించిన వినతిపత్రాన్ని లక్ష్మీనర్సింహారెడ్డికి అందజేశారు. అలాగే వీఓఏల సమ్మెకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యా నాయక్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, సర్పంచ్ సేవ్యా సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం మండల అధ్యక్షుడు జానకీరాములు కార్యదర్శి వనిత, కోశాధికారి జంగయ్య, సభ్యులు బాలరాజ్, లక్ష్మీ, కవిత, అనసూయ, జంగయ్యగౌడ్ ఉన్నారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి: ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వీఓఏలు చేపట్టిన సమ్మె శుక్రవారంతో 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీఓఏలు వినూత్న నిరసన చేపట్టారు. కిరాణ షాప్‌లు, హోటళ్లు, వస్త్ర దుకాణాలు, జిరాక్స్ సెంటర్‌లు తదితర వ్యాపార సముదాయాల వద్దకు వెళ్లి భిక్షాటన చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాలకిష్టయ్య, వీఓఏలు.. కురుమయ్య, నర్సింహ, కల్పన, అరుణ, కృష్ణారెడ్డి, శ్రీవాణి, అనిత పాల్గొన్నారు.



కడ్తాల్: నిరసన తెలుపుతున్న వీఓఏలు